అమ్మవారిసేవలో మంత్రి అచ్చెనాయుడు దంపతులు


2 లో

# మనం




## కృష్ణా / గుంటూరు
### ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు



బుధవారం | 6 | ఆగష్టు | 2025 | పేజీలు: 5


5 లో

# మట్టిలో మెరిసిన మాణిక్యాలు

హోంగార్డును అతని పిల్లలను అభినంధించిన నగర పోలీసు కమిషనర్



అవకాశాలను అందిపుచ్చుకుని బందరుని అభివృద్ధి

ఉద్యోగ ఉపాధికి కేంద్రంగా మారుస్తా

మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన జేకేఎస్‌హెచ్ ప్రతినిధులు

బందరుని ఉపాధి కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తానన్న మంత్రి కొల్లు రవీంద్ర

4 లో

# బందరులో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేయండి

-మచిలీపట్నం , మనం న్యూస్



2 లో

2 లో

# వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పించండి

ఒక్క నెంబర్ (95523 00009) తో 200 కు పైగా సేవలు

దేశంలో తొలిసారిగా మన రాష్ట్రంలో

జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



-విజయవాడ సెంట్రల్, మనం న్యూస్


2 లో

# కలెక్టర్@ పొలం బాట

# దుర్గ గుడిపైన జనసేన ఎమ్మెల్యేకు పరాభవం




రోజు రోజుకు పెరుగుతున్న ఎజైల్ సెక్యూరిటీ ఆగడాలు

## అమ్మవారిసేవలో మంత్రి అచ్చెనాయుడు దంపతులు



**విజయవాడ, ఆగస్టు 5 (మనం న్యూస్) :** ఇంద్రకీలాద్రి పై కొలువై ఉన్న కనకదుర్గమ్మను దర్శించుకున్నా మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశుసంవర్ధకం, పాడి పరిశ్రమ అభివృద్ధి మరియు మత్స్య శాఖల మంత్రి అమ్మవారి దర్శనం కోసం దేవస్థానం ఈవో శ్రీ శీనా నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసి శ్రీ అమ్మవారి దర్శన కల్పించి, వేద ఆశీర్వచనం, అమ్మవారి చిత్రపటం, ప్రసాదములు అందించినారు.

## సృజనాత్మక ఆర్థిక కేంద్రంగా కొండపల్లి

- **సమష్టి కృషితో లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి**
- **ఎక్స్పీరియన్స్ సెంటర్ పెండింగ్ పనులపై దృష్టిపెట్టండి-ఆర్చ్ పనులను సత్వరం ప్రారంభించి పూర్తిచేయండి**
- **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 5 (మనం న్యూస్ ):** రాష్ట్రంతో పాటు దేశ విదేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందిన కొండపల్లి బొమ్మల ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదగా అందించేలా చేపట్టిన ఎక్స్పీరియన్స్ సెంటర్ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేసి వీలైనంత త్వరగా పర్యాటకులకు అందుబాటులోకి తేవాలని కొండపల్లిని ఒక మోడల్ గ్రామీణ సృజనాత్మక ఆర్థిక కేంద్రంగా మార్చడానికి సమష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్లో కొండపల్లి బొమ్మల ఎక్స్పీరియన్స్ సెంటర్ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ (ఏపీటీఏ) యంగ్ ఇండియన్స్ (వైఐ) అమరావతి చాప్టర్.. కొండపల్లిని మోడల్ గ్రామీణ సృజనాత్మక ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి పనిచేసేందుకు ముందుకొచ్చాయి. ఈ ఆర్థికేతర భాగస్వామ్యం కొండపల్లి బొమ్మలకు కొత్త వైభవం తేవడంతో పాటు యువత నేతృత్వంలోని కొత్త ఆవిష్కరణలు మౌలిక సదుపాయాల కల్పన బ్రాండింగ్ ఎస్ట్రెచ్జీ వ్యవస్థాపకత వంటి వాటికి ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు సృజనాత్మక పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు వీలవుతుందన్నారు కొండపల్లి ఎక్స్పీరియన్స్ సెంటర్లో కళాత్మక సౌందర్యం ఉట్టిపడేలా మ్యూరల్ పెయింటింగ్స్ పనులు పూర్తయ్యాయని మిగిలిన సుందరీకరణ ఆర్చ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు శతాబ్దాల చారిత్రక వారసత్వానికి సజీవ సాక్ష్యంగా ఉన్న కొండపల్లి బొమ్మల చారిత్రక వైభవం బొమ్మల తయారీకి ఉపయోగించే తెల్ల పొణికి చెక్క ప్రాచుర్యాన్ని, బొమ్మలకు సంబంధించిన విశేషాలను పర్యాటకులకు కళ్లకు కట్టినట్లుగా తెలియజేసి ప్రత్యక్ష అనుభూతి పొందేలా ఎక్స్పీరియన్స్ సెంటర్ను తీర్చిదిద్దుతున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో టూరిజం విజయవాడ హబ్ రీజనల్ డైరెక్టర్ వైవీ ప్రసన్నలక్ష్మి, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప టూరిజం కన్సల్టెంట్ సాహితి ఏపీటీడీసీ డీఈ కుమార్ ఏపీటీఏ వైఐ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## అబ్దుల్ షరీఫ్ ను సత్కరిస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయం కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 5 (మనం న్యూస్ ):** మహమ్మద్ అబ్దుల్ షరీఫ్ ను సత్కరించిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ శాసనమండలి మాజీ చైర్మన్ ఏపీ మైనార్టీ అఫైర్స్ అడ్వైజర్ మహమ్మద్ అబ్దుల్ షరీఫ్ ను పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ శాలువాతో సత్కరించారు. అబ్దుల్ షరీఫ్ పశ్చిమ నియోజకవర్గం లోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల, ఐరన్ యార్డు ప్రాంతంలోని గురుకుల పాఠశాలలను మంగళవారం పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు విద్యాభివృద్ధికై కళాశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన నిర్ణయాలను ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ హఫీజ్ షేక్ అహ్మద్ ను అడిగి తెలుసుకున్నారు. పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఆహ్వానం మేరకు భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయానికి షరీఫ్ విచ్చేశారు. ప్రత్తిపాటి శ్రీధర్ ఆయనను శాలువాతో సత్కరించారు. పశ్చిమలో ఏడాదికాలంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అబ్దుల్ షరీఫ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఫిరోజ్ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ఫైజాన్ ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మీర్జా ముజఫర్ బేగ్ కూటమి నేతలు మంగళపురి మహేష్ గడ్డిపాటి కిరణ్ దొడ్ల రాజా తదితరులు పాల్గొన్నారు



## వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పించండి

మొదటి పేజీ తరువాయి...




డిజిటల్ సేవలలో భాగంగా అందుబాటులో ఉన్న వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర యాప్) పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ అన్నారు. ప్రజల చేతిలో ప్రభుత్వంలో భాగంగా అందుబాటులో ఉన్న వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర యాప్) పై సచివాలయ అధికారులు,సిబ్బందితో అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మంగళవారం బందర్ రోడ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ ను తీసుకురావడం జరిగిందని, దీనిలో భాగంగా ఒక్క నెంబర్ తో 26 శాఖలకు చెందిన 200కు పైగా సేవలు ప్రతి పౌరునికి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. మనమిత్ర వాట్సాప్ నంబర్ 95523 00009 అవగాహన కల్పించాలన్నారు. మనమిత్ర - వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేలా నేటి నుండి ప్రతి నెల 5వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో ర్యాలీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒకవేళ ఆరోజు సెలవు రోజైతే మరుసటి రోజు నిర్వహిస్తామన్నారు. అవగాహన ర్యాలీలో గ్రామ,వార్డ్ సచివాలయాల విఆర్వోలు, విలేజ్ సర్వే అసిస్టెంట్లు, వార్డు రెవెన్యూ సెక్రటరీలతోపాటు, అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, ఫిషరీస్ అసిస్టెంట్లు,వార్డ్ హెల్త్ సెక్రటరీలు, ఏఎన్ఎంలు కూడా ఈ ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పిస్తార న్నారు. జిల్లాలోని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రతినెల నిర్వహించే ర్యాలీలను పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ లక్ష్మీశా అన్నారు. ర్యాలీ డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించారు. అవగాహన ర్యాలీలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి. జ్యోతి ఉన్నారు.

## దుర్గ గుడిపైన హల్ చల్ చేస్తున్న .. కాంట్రాక్టర్ కాని కాంట్రాక్టర్ హరీ

మొదటి పేజీ తరువాయి...

### చోద్యంచూస్తున్న ఇఒ శీనా నాయక్


**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 05 (మనం న్యూస్):** కాంట్రాక్టర్ అయితే టెండర్ వేసే సమయంలో లేదా సిబ్బందికి జీతాలు ఇచ్చే సమయంలో లేదాబిల్లులు పెట్టుకునే సమయంలో వస్తారు. దుర్గా మల్లేశ్వర స్వామి ఇంద్రకీలాద్రి ఎలాంటి కాంట్రాక్టు అయిన ఇచ్చే ముందు నిబంధనలో ముఖ్యమైన నిబంధన సబ్ కాంట్రాక్ట్ ఇవ్వకూడదని నిబంధన ఉంటుంది కానీ అసలు ఏ కాంట్రాక్టర్ తెలియదు కానీ ప్రతి నిత్యం విజయవాడ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం దుర్గమ్మ గుడిలో అన్ని కార్యాలయాలలో దర్శనమిస్తున్న హరి అనే ఓ వ్యక్తి ఆఖరికి ఏఈఓలు తొ నిత్యం వారితోనే కార్యకలాపాలు కొనసాగిస్తూ ఉంటాడు అని తెలుస్తుంది అలాగే ఈ హరి అనే వ్యక్తిని ఈవో దృష్టికి వెళ్లకుండా కాపాడుతున్నది కొంతమంది సిబ్బంది అని తెలుస్తుంది హరి అనే వ్యక్తికి దుర్గగుడిలో ఎటువంటి కాంట్రాక్టు లేదని తెలుస్తుంది అన్నీ నేనే అనే విదంగా హల్ చల్ చేస్తున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం దుర్గగుడి అన్ని ప్రదేశాల్ని పరిశీలించే అన్ని కార్యాలయాలను, అన్నిప్రదేశాలను పరిశీలించిన దుర్గ గుడి ఇఒ శీనా నాయక్ కాంట్రాక్టర్ అని చెప్పుకుని తిరిగే వ్యక్తి హరి కనిపించకపోవడం విశ్మయాన్ని కలిగిస్తుందని తోటి సిబ్బంది ఆరోపణలు లేకపోలేదు దుర్గ గుడిలో అవినీతి విలయ తాండవం చేస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అవినీతి విలయ తాండవం వివరాల్లోకి వెళితే ఏదైనా కాంట్రాక్టర్ కు ఇచ్చేముందు సబ్ కాంట్రాక్టర్ కు ఇవ్వకూడదు అనే నిబంధనలు ఉంటుంది అయితే ఇంతకీ ఈ హరి అనే వ్యక్తి ఎవరు..? ఇతనికి ఏ కాంట్రాక్టు ఉందని తెలియాల్సి ఉంది ఉద్యోగి కన్నా ఎక్కువగా దుర్గగుడి, కొండంతా నాదే అంటున్న హరి అనే వ్యక్తి గురించి వివరాలలోకి వెళితే గతంలో ఇదే హరి అనే వ్యక్తి వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అతను పెత్తనం వెలగపెట్టాడనే సంగతి అందరికీ తెలిసిందే. అలాగే గతంలో పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబుకి ప్రధాన అనుచరుడినని , ప్రతి సెక్షన్ నుంచి చైర్మన్ కి ముడుపులు ఇవ్వాలంటూ వసూళ్లకు తెరతీసినట్లు అప్పట్లో ఆరోపణలు లేకపోలేదు. ఇప్పుడు గత వైసిపి ప్రభుత్వం హయాంలో చేసినట్లుగా కూటమి ప్రభుత్వం వచ్చినా కూడా అతని పరివర్తనలో ఎటువంటి మార్పు లేదు అని తెలుస్తుంది ఈ హరి అనే వ్యక్తి మీద ఇఒ ఎందుకు దృష్టి సారించడం లేదనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఈ హరి ఎవరు ఏంటో విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటారో లేదో ప్రశ్నార్థకం ఈవో శీన నాయక్ ఇతను పై ఎటువంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి

## అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...



**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 5 (మనం న్యూస్ ):** పంట సాగుకు అవసరమైన ఎరువులను సిద్ధంగా ఉంచాం విచ్చలవిడి ఎరువులు వాడి నేలను నిస్సారం చేసుకోవద్దు ఉద్యాన పంటలతో రైతు ఇంట సిరుల పంట అగ్రీ టెక్ను సద్వినియోగం చేసుకోవాలి స్వయంగా వరి నాట్లు వేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ రైతన్న వెంట మేమంతా ఉన్నామనే భరోసా కల్పించిన కలెక్టర్ అన్నదాతల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని రైతుల క్షేమం సంక్షేమంతోనే వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర సాకారమవుతుందని ప్రభుత్వ కార్యక్రమాలు పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలో జరిగింది. కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ. రైతు జి.రవీంద్రనాథ్ ఠాగూర్ పొలంలో వరి నాట్లు వేసి. రైతులు అన్నివిధాలా ఎదిగేందుకు మేమంతా వారి వెనుక ఉన్నామనే భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి గ్రామానికీ ప్రత్యేక సమస్యలు ఉంటాయని.. ఈ నేపథ్యంలో రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతో ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగునీరు, విత్తనాలు, ఎరువులు, సీసీఆర్సీ కార్డులు, పంట రుణాలు. ఇలా ప్రతి అంశానికి సంబంధించి రైతుకు వెన్నుదన్నుగా నిలిచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎక్కడా ఎరువుల కొరత లేదని.. బయోమెట్రిక్ ఆధారిత ఆన్లైన్ విధానం ద్వారా ఎరువుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అయితే విచ్చలవిడిగా ఎరువులు వినియోగించవద్దని, తెలిసో తెలియకో అలా వినియోగిస్తే నేల నిస్సారమై, సాగుకు పనికిరాకుండా పోతుందన్నారు. వ్యవసాయ అధికారులు, సిబ్బంది, శాస్త్రవేత్తల సూచనల మేరకు మాత్రమే ఎరువులు, పురుగుముందులు వినియోగించాలని సూచించారు. పచ్చిరొట్టతో భూసారం పెరుగుతుందని.అదేవిధంగా ప్రకృతి సేద్య విధానాలను కూడా అనుసరించాలని సూచించారు. గుంటుపల్లిలో ప్రధానంగా బీపీటీ 5204, ఎంటీయూ 1318, ఎంటీయూ 1262, పీఎల్ 1100 రకాలు పండిస్తున్నారని.. వరికి సంబంధించి మొదటి దఫా యూరియా గుళికలు వేసి తర్వాత రెండు, మూడు విడతల్లో నానో యూరియాకు ప్రాధాన్యమివ్వాలని. దీనివల్ల దాదాపు 50 శాతం ఎరువు ఆదా అవడమే కాకుండా సామర్థ్యమూ పెరుగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటికే 39 వ్యవసాయ డ్రోన్లు అందించామని, ఇక్కడ కూడా అవసరం మేరకు డ్రోన్లను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు రైతు సంక్షేమం లక్ష్యంగా హైటెక్ అగ్రికల్చర్, ప్రెసిషన్ అగ్రికల్చర్, మార్కెట్ లింక్డ్ అగ్రికల్చర్కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. సాగు పరంగా ఎలాంటి ఇబ్బంది ఉన్నా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ (91549 70454) అందుబాటులో ఉందని.. కాల్ చేసి సమాచారమిస్తే వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎలాంటి వదంతులు నమ్మొద్దన్నారు. ఎరువులను అధిక ధరలకు అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించినా సంబంధీకులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు. ఈ ఏడాది జిల్లాలో 4 వేల ఎకరాల ఉద్యాన పంటల సాగును లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటికే 3,800 ఎకరాల్లో చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి సర్పంచ్ భూక్యా కవిత, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఏడీ శ్రీనివాసరావు, టెక్ ఏవో వాసుదేవ్ నాయక్, మండల వ్యవసాయ అధికారి యడవల్లి రజని, పీఏసీఎస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, స్థానిక ప్రగతిశీల రైతులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత ప్రసాదము పంపిణీకి విరాళం

**విజయవాడ పశ్చిమ ఆగష్టు05 (మనం న్యూస్):** వేలమూరి రమణారెడ్డి ,అంజలి దంపతులు వారి కుమారుడు లోకేష్ రెడ్డి కుమార్తె శరణ్యా కుటుంబము పేరు మీద అడ్రస్సు దేవభూమి నగర్,గాజుల రామవరం ,హైదరాబాద్ -55 వాస్తవ్యులు ఉచిత ప్రసాదం పంపిణీకి 1,00,000/- విరాళముగా ఆలయ కార్యనిర్వహణాధికారి శీన నాయక్ వారి చేతికి అందజేసి అన్నారు.

# ప్రభుత్వం గాడ మద్దు నిద్రలో ఉంది



**ఉయ్యూరు, ఆగష్టు 5 (మనం న్యూస్):** ఉయ్యూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో రైతులు యూరియా కొరత వలన ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఉయ్యూరు తహసీల్దార్ ఎం సురేష్ కుమార్ కు వినతి పత్రం అందించిన పెనమలూరు నియోజకవర్గం సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి పెనమలూరు నియోజకవర్గంలో 50వేల ఎకరాలలో రైతులు పంటలు సాగు చేస్తుంటే అందులో 35వేల ఎకరాలలో కేవలం వరి సాగు జరిగితుందని తెలియజేసారు.నియోజకవర్గం లో ఉన్న 24 (ఆఇఖి కేంద్రాలలోను యూరియా అందుబాటులో లేదన్నారు. రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారాని,రైతు భరోసా కేంద్రాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. 260 యూరియా కట్ట బ్లాక్ లో 360 రూపాయలకు అమ్ముతున్నారని, ఒక్కో ఎకరాకు 3 నుండి 4 యూరియా కట్టల అవసరం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం గాడ మద్దు నిద్రలో ఉందని.రైతులకు ఎన్నికల హామీలో ఇస్తామన్నా అన్నదాత సుఖీభవ ఇప్పటివరకు ఇవ్వలేదని ఆరోపించారు. ప్రభుత్వం క్రాప్ ఇన్సూరెన్స్ డబ్బు ని చెల్లించడం లేదు, యూరియా కొనడానికి వెళ్లిన రైతులను 600 రూపాయలు ఇతర ఎరువులు, పురుగు మందులు కొనాలని బలవంతం చేస్తున్న వైనం దాని వలన రైతే ఎకరా కు 830 రూపాయలు ఇన్సూరెన్స్ కట్టుకోవలసిన పరిస్థితి దీని వలన రైతు పెట్టుబడి భారం పెరిగిపోతుందని,గిట్టుబాటు ధర రైతుకు లభించలేదని పేర్కొన్నారు. చంద్రబాబు రైతులకు వెన్నుపోటు పొడిచారాని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతుకు ఎటువంటి భారం లేకుండా క్రాప్ ఇన్సూరెన్స్ పూర్తిగా ప్రభుత్వమే చెల్లించింది తెలిపారు. జగన్ పంట నష్టం డబ్బు అదే ఏడాది రైతుకు అందించారు ఇచ్చారని, జగన్ మోహన్ రెడ్డి గారు రైతులకు పెద్దపేట వేశారని తెలిపారు.

# ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో డిమాండ్స్ డే


**మైలవరం, ఆగష్టు 05 మనం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో ఆ శాఖ నాయకులు, సభ్యులు కలిసి డిమాండ్స్ డే కార్యక్రమాన్ని మైలవరం లో నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో అబ్దుల్ దరియా కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ప్రధానంగా కాల వ్యవధిని పొడిగించకుండా అర్హులైన ప్రతి జర్నలిస్ట్ కి అక్రిడిటేషన్ మంజూరు చేయాలి. జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ పునరుద్దరించాలి. జీఓ విడుదల చేసి కూటమి ప్రభుత్వ గత హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలి. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల్లో జర్నలిస్ట్ సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ని ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలి మరియు స్కీమ్ లో ఎదురౌతున్న సమస్యలు పరిష్కరించాలి. వర్కింగ్ జర్నలిస్ట్స్ ప్రమాద భీమా పథకాన్ని పునరుద్దరించాలి. ఇతర రాష్ట్రాల మాదిరి మన రాష్ట్రంలో కూడా పాత్రికేయుల ఫించన్ పథకాన్ని అమలు చేయాలి వంటి ఆరు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కి అందించి, అందలి అంశాలను ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ యు.వెంకట్రావు ఎమ్మార్వో అబ్దుల్ దరియా కి విశదీకరించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాల్సిందిగా కోరారు. తహశీల్దార్ అబ్దుల్ దరియా సానుకూలంగా స్పందించి తమ ద్వారా వినతి పత్రాన్ని ఉన్నత అధికారులు తద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ యు.వెంకట్రావు, యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చండీ నాగ ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు మన్నే శ్రీను, యూనియన్ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు జబ్బార్, రాజారెడ్డి, మురళి బాబు, మన్నే సాంబశివరావు, వైడీపీ రెడ్డి, బుద్దవరపు వెంకట్రావు, వైవీ కృష్ణ ప్రసాద్, రామకృష్ణ, యూనియన్ సభ్యులు, జర్నలిస్ట్ మిత్రులు బాలు, కే.ఎన్.వీ.డీ ప్రసాద్, రాజీవ్ రాజు, జి.అశోక్, జరపల ప్రకాష్, ఎండీ అక్బర్, జి.డేవిడ్, బత్తుల శ్రీనివాసరావు, వజ్రం సురేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.




# మా మనసూ బంగారమే పీ4 కార్యక్రమంలో మేమూ భాగస్వాములవుతాం

- **మార్గదర్శులుగా రోటరీ మిడ్టౌన్ స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్**

**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 5 (మనం న్యూస్ ):** సమాజాన్ని పేదరికం నుంచి దూరం చేయాలనే గొప్ప లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రారంభించిన పీ4 విధానంలో మేము సైతం భాగమవుతామంటూ రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్టౌన్ స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ముందుకొచ్చారు. ఈ మేరకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు తమ ఆసక్తిని తెలియజేశారు. రోటరీ మిడ్టౌన్, స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మంగళవారం కలెక్టరేట్లో కలెక్టర్ లక్ష్మీశతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా ఎప్పుడూ లేని విధంగా శూన్య పేదరికం లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 విధానాన్ని తీసుకొచ్చిందని బంగారు కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు ముందుకు రావాలని ఇచ్చిన పిలుపునకు చాలామంది వ్యక్తులు సంస్థలు స్పందించి ముందుకురావడం సంతోషాన్నిస్తోందన్నారు జిల్లాలో మొత్తం 86,398 బంగారు కుటుంబాలు ఉండగా సమాజం మనకెంతో ఇచ్చింది తిరిగి మనం సమాజానికి ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో ఇప్పటికే 4,448 మంది మార్గదర్శులుగా నమోదై 35,357 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు వివరించారు బంగారు కుటుంబాల అవసరాలకు అనుగుణంగా పిల్లలకు నాణ్యమైన విద్య నైపుణ్యాభివృద్ధి స్వయం ఉపాధి అవకాశాలు వైద్య సేవలు తదితరాల్లో మార్గదర్శులు మద్దతునిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. దీంతో సామాజిక బాధ్యతగా మొదటగా వంద కుటుంబాలను దత్తత తీసుకుంటామని తమ లక్ష్యం వెయ్యి కుటుంబాలు అని, ఈ కుటుంబాలు అన్ని విధాలా పైకి వచ్చేందుకు సహాయసహకారాలు అందిస్తామని రోటరీ మిడ్టౌన్ ప్రతినిధులు తెలిపారు. తాము కూడా కొన్ని కుటుంబాలను దత్తత తీసుకొని ఆ కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు కృషిచేస్తామని స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ మిడ్టౌన్ ప్రెసిడెంట్ వి.చంద్రశేఖర్ సెక్రటరీ పి.నాగవసంత్ కుమార్ స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వి.భారతీదేవి ట్రెజరర్ టి.మాధురి తదితరులు పాల్గొన్నారు.






# నారాయణ పాఠశాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన



**మైలవరం ఆగష్టు 05 మనం న్యూస్:** నారాయణ పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంతో తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం డబ్బులు జమ కాక పోవడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళనకు దిగాగా, పాఠశాల యాజమాన్యం జూలై 30 వ తేదీ తర్వాత డబ్బులు పడకపోతే మేము కడతామని రాతపూర్వకంగా తల్లిదండ్రులకు హామీ ఇచ్చిన ఏజిఎం హరీష్, హామీపై ఇప్పటికి సరియైన స్పందన లేకపోవడంతో పాఠశాల వద్దకు భారీగా చేరుకొని ఆందోళన చేపడుతున్న తల్లిదండ్రులు, డబ్బులు కట్టినట్టు రిసిప్ట్ ఇవ్వకపోతే ఇక్కడ నుంచి కదిలేది లేదని పాఠశాల గేటు వద్ద బైఠాయించిన తల్లిదండ్రులు.

# క్యాంపస్ రిక్రూట్మెంట్లో యల్.బి.ఆర్ .సి ఇ విద్యార్థిని విజయకేతనం



**మైలవరం ఆగష్టు 05 మనం న్యూస్:** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ మల్టి నేషనల్ కంపెనీ డెల్టా ఎక్స్ టీమ్ ఆన్ లైన్ లో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ రిక్రూట్మెంట్ లో బి.టెక్, ఫైనల్ ఇయర్ సీఎస్ ఈ, ఎ ఐ డిఎస్, సీ ఎస్ ఈ ఎ ఐ ఏం ఎల్ ఐటీ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. దీనిలో యమ్. లక్ష్మి పల్లవి, ఎ ఐ డి ఎస్ విద్యార్థిని 7 లక్షల వార్షిక వేతనంతో ఎంపికైనది. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినిని. ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ .కె.అప్పారావు, వి.సూర్యనారాయణ, డీన్ ఇండస్ట్రీ రిలేషన్స్, ఎ ఐ డి ఎస్ విభాగాధిపతి పి.భగత్ అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# పెంచిన విద్యుత్ చార్జీలను సర్దబాటు చార్జీలు రద్దు చేయాలి




**జగ్గయ్యపేట, ఆగస్టు 5 మనం న్యూస్:** వామపక్షాల ( సిపిఐ, సిపిఎం) ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను తొలగించాలని కోరుతూ మండలంలో చిల్లకల్లు, జగ్గయ్యపేట ఆటోనగర్, పట్టణంలోని విద్యుత్ కార్యాలయాల వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, ప్రముఖ న్యాయవాది జూనెబోయిన శ్రీనివాసరావు,జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి ఆంబోజి శివాజీ,సిపిఎం పార్టీ మండల, పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణిలు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో దోపిడీకి ఆస్కారం కలిగించే విధంగా ఆదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై భారం మోపుతున్నారని దుయ్య బట్టారు. మోడీ ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లకుఒప్పందాలు చేసుకుని, అదాని సంస్థకు టెండర్లను కట్టబెట్టి, భారీ కుంభకోణానికి పాల్పడింది. అందుకే గత ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారు. ఆనాడు స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చిన మీరు, ఈనాడు మీటర్లను బిగించాలని ఆదేశాలు ఇవ్వటంతోపాటు, స్మార్ట్ మీటర్ల ఒప్పందాలను రద్దు చేయకుండా వాటిని కొనసాగించడం రాష్ట్ర ప్రజలను నమ్మకద్రోహం చేయడమే అవుతుంది అన్నారు. విద్యుత్ భారాలను తగ్గిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. కానీ సంవత్సరంలో 15,485 కోట్ల రూపాయలు సర్దుబాటు ఛార్జీలను అదనంగా మోపారు. మొత్తం 4రకాల సర్దుబాటు ఛార్జీలు (ఎఫ్.పి.పి.సి.ఏ) వసూలు చేస్తున్నారు. దీనితో బిల్లులు అధికంగా వస్తున్నాయి. స్మార్ట్మటర్లు బిగించిన అనంతరం షాపులు, చిన్నపరిశ్రమలు రెండు, మూడు రెట్లు, కొందరికి 10రెట్లు ఛార్జీలు పెరిగాయి. మీటర్లకు అయ్యే ఖర్చు రూ.10వేల నుండి 17వేల వరకు దశలవారీగా వినియోగదారులమైన మాపైనే మోపడం మరింత దారుణం. అధిక విద్యుత్ వినియోగించే సమయాలలో అధికరేట్లు నిర్ణయించి వసూలు చేయడం అన్యాయం. ప్రీపెయిడ్ మీటర్ల వల్ల అందరిపై అధిక భారం పడుతుంది. కరెంట్ బిల్లులు ఆన్లైన్లో పంపడం వల్ల బిల్లులకు జవాబుదారితనం ఉండదని మనవి చేస్తున్నాము. అందుకే అదానీ స్మార్ట్ మీటర్లు, సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. మాఇంటికి స్మార్ట్ మీటర్ బిగించడాన్ని మేము వ్యతిరేకస్తున్నాము. పాత మీటర్లనే కొనసాగిస్తూ, పాత రీడింగ్ పద్ధతినే అమలు చేయాలని, గృహాలకు స్మార్టోమీర్లు పెట్టవద్దని, షాపులు, సంస్థలకు పెట్టిన మీటర్లు తొలగించాలని, సర్దుబాటు ఛార్జీలు పూర్తిగా రద్దు చేసి బిల్లులు తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, భోగ్యం నాగులు, షేక్ కరీం, కరిసే మధు, రాణి, సిపిఎం పార్టీ నాయకులు షేక్ గౌస్ మియా, కె లింగారావు, రావెళ్ల శేషు, వి వి రాంప్రసాద్, దంతాల వెంకటేశ్వర్లు, దంతాల నరేంద్ర, దంతాల రాజేశ్వరి, కోట రవికుమార్, బాలు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ ధర్నా




**ఉయ్యూరు, ఆగస్టు 5 (మనం న్యూస్):** స్మార్ట్ మీటర్ల బిగింపును వెంటనే నిలుపుదల చేయాలని ట్రూఅఫ్ చార్జీలు సర్దుబాటు పేరుతో మోయలేని భారాలను ప్రజలపై రుద్దుతున్నారని రాష్ట్ర కౌలు రైతు సంఘం కార్యదర్శి ఎం హరిబాబు అన్నారు. సోమవారం ఉయ్యూరు ప్రధాన కూడలి లో విద్యుత్ చార్జీలను వ్యతిరేకిస్తూ ధర్నా నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో హరిబాబు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల విద్యుత్ బిల్లులను మూడు టరీఫ్ లు గా విభజించి ఉదయం సాయంత్రం రాత్రి విద్యుత్ బిల్లులలో మార్పులు చేసి ముందుగానే రీఛార్జ్ చేసుకునే విధంగా కుట్ర పూరిత విధానాలను ఆయన ఖండించారు. పేద మధ్య తరగతి ప్రజలపై పెనుభారాలు వేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, అన్నింటిని బేషరతుగా రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిత్యావసరాలలో ఒకటైన విద్యుత్తును అదాని బడా కార్పోరేట్ కంపెనీకి అప్పజెప్పి ప్రజలపై భారాలు మోపటం తగదని, ప్రజా వ్యతిరేకత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తేరగాలని లేదంటే మరో విద్యుత్ ఉద్యమానికి బాటలు పడతాయని ఆయన హెచ్చరించారు. అనంతరం విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బి రాజేష్, అన్నే సుబ్బారావు, పడాల లక్ష్మణరావు బి కీర్తి, నాగమణి, కలపాల రవి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 15నుండి స్త్రీ శక్తి పథకం అమలుకు ఏర్పాట్లు

- **తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్**



**ఉయ్యూరు, ఆగస్టు 5 (మనం న్యూస్):** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉయ్యూరు పట్టణ పార్టీ అధ్యక్షులు జంపాన గుర్నాథరావు ఆధ్వర్యంలో ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధిలో ఇరవయ్యవ మూడు మరియు నాల్గవ వార్డులలో మాజీ ఎమ్మెల్సీ ,తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులువై వి బి రాజేంద్ర ప్రసాద్ టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని,కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు సాధించిన ప్రగతిని వివరించారు.ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ హామీలలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ఈ నెల 15నుండి అమలు కాబోతుందని ఈ పథకానికి స్త్రీ శక్తి అని పేరు పెట్టారని తెలిపారు,ఇందుకోసం మహిళలకు జీరో ఫేర్ టికెట్ జారీ చేస్తారని రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. మున్సిపల్ మాజీ చైర్మన్లు జంపాన పూర్ణ చంద్రరావు , కుద్దుస్, పీఏసీఎస్ చైర్మెన్ కూనపరెడ్డి వాసు, కౌన్సిలర్ తెనాలి పద్మ,తాబేటి మణి బాబు, శివాలయం చైర్మెన్ కుటుంబరావు, జంపన శ్రీనివాస్,సయ్యద్ అజ్మతుల్లా, బూరెల నరేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆయావార్డుల కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రతీ రికార్డును సమర్ధవంతంగా నిర్వహించుకోవాలి



**మచిలీపట్నం, ఆగస్టు 5(మనం న్యూస్):** ఈ సందర్భంగా విభాగంలో నమోదైన సమాచారాన్ని, డిజిటల్ డేటా నిర్వహణ విధానాలను పరిశీలించారు. సెక్షన్ల వారీగా నిర్వహిస్తున్న ప్రతి రికార్డును క్షుణ్ణంగా పరిశీలించి అన్ని విభాగాలను సమన్వయ పరుచుకుంటూ ఎప్పటికప్పుడు డేటాను అప్డేట్ చేస్తూ ఉండాలని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ నేరగాళ్ల వివరాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సమగ్రంగా నమోదు చేయడం ద్వారా దర్యాప్తు కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. నేర గమనాన్ని అంచనా వేసే విషయంలో డీసీఆర్బీ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. కేసుల విషయంలో శీఘ్ర సమాచారం అందించే విధంగా పని చేయాలని, డేటా ఏకీకృతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనిచేసే ప్రదేశం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా సిబ్బందికి మానసిక ఉల్లాసం కలుగుతుందని, పని ఒత్తిడి దూరం అవుతుందని తెలిపారు.

# బదిలీపై వెళుతున్న మహిళా కానిస్టేబుల్‌ను సన్మానించిన గ్రామస్తులు



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 05 (మనం న్యూస్):** ఇటీవల పెనుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామ సచివాలయంలో గ్రామ పోలీసు కానిస్టేబుల్ గా పనిచేసినటువంటి తేజోరమ ఇటీవల బదిలీ వెళ్ళిపోయారు ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలోని గ్రామం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ వారు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికి మంగళవారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తేజురమ్మ మాట్లాడుతూ ప్రజల మనల్ని పొందటం నా అదృష్టంగా భావిస్తున్నాను అని చెప్పారు ప్రతి ఉద్యోగి ప్రజలకు చేరువై వారి వారి సమస్యల పట్ల స్పందిస్తూ మరి కావాల్సిన అవసరాలని సరైన సమయానికి తీర్చడం వలన, ఉద్యోగస్తులు ప్రజల మన్నల్ని పొందుతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉలవలపూడి ఏసు పాదం ఉలవపూడి మోహన్ రావు బుల్లెపూలు అమర్నాథ్ ఉలవలుపూడి గోపాలరావు బొల్లిపోగు బాబు బొల్లిపోగు నరసింహారావు మహిళలు పాల్గొన్నారు

# లోక్ జనశక్తి పార్టీ ఎన్టీఆర్ జిల్లా కొత్త అధ్యక్షుడిగా యేసుపోగు



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 5 (మనం న్యూస్):** లోక్ జనశక్తి పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా చిల్లకల్లు గ్రామానికి చెందిన యేసుపోగు నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని రాష్ట్ర అధ్యక్షులు చందోల సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతా వెంకటేశ్వర్లు మంగళవారం వెల్లడించారు. చిల్లకల్లు ఏసుపోగు నాగేశ్వరరావు గృహం నందు ఏర్పాటుచేసిన లోక్ జనశక్తి పార్టీ సభలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దాదాపు 75 సంవత్సరాలుగా ఉన్న అన్యాయాలను, అక్రమాలను వ్యతిరేకిస్తూ రామ్ లీలా పాస్వాన్ 2000 సంవత్సరంలో బీహార్ రాష్ట్రంలో లోక్ జనశక్తి పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. ఈ పార్టీ ఉద్దేశం షెడ్యూల్ కులాలు, వెనుకబడిన వర్గాలు, బహుజనులు, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల అభివృద్ధి కోసమేనని తెలిపారు. అదేవిధంగా ఆయన ఎక్కువ కాలం కేంద్ర మంత్రిగా పనిచేశారని, అన్నపూర్ణ యోజన, అంత్యోదయ అన్నా యోజన, రేషన్ వ్యవస్థ లాంటి పథకాల రూపకల్పనలో షెడ్యూల్ కులాల కొరకు అనేక నిర్ణయాల్లో కీలకపాత్రను వహించాడు. పార్టీ స్థాపకుడు రామ్ లీలా పాస్వాన్ ఇకలేని లోటును ఆయన కుమారుడు, కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్ పూరిస్తూ, తండ్రి ఆశయాలకు అనుగుణంగా నిస్వార్థంగా పనిచేస్తున్నారని వారు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన యేసుపోగు నాగేశ్వరరావు మాట్లాడుతూ. రామ్ లీలా పాస్వాన్ చూపిన ఆదర్శాలకు అనుగుణంగా పనిచేస్తానని రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాపై ఉంచిన విశ్వాసాన్ని, నమ్మకాన్ని నిలబెట్టి పార్టీని బలపరచడానికి, ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తాను అని స్పష్టం చేశారు. పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయడం పార్టీ ప్రధాన లక్ష్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు, మీడియా మిత్రులు హాజరై కొత్తగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గుంటూరు జిల్లా అధ్యక్షులు ప్రకాష్ బాబు, కారుపాటి రూబేను, గొర్రెపాటి మరియమ్మ,ఆర్లయ్య వెంకటరత్నం, కోట ప్రబోజి, అన్నెపాకు దుర్గ, తాళ్లూరు దుర్గ, తురక రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమం విజయవంతమైనది లోక్ జనశక్తి పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏసుపోగు నాగేశ్వరరావు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వాట్సాప్ గవర్నెన్స్ పైన జరిగిన అవగాహన ర్యాలీలో పాల్గొన్న కృష్ణా జిల్లా తెలుగురైతులు




**మచిలీపట్నం ఆగస్టు 5(మనం న్యూస్):** కానూరు మండలం కృష్ణా జిల్లా తెలుగు అధ్యక్షులు గోపు సత్యనారాయణ.... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి సరిగా వాట్సాప్ ద్వారా పబ్లిక్ సర్వీసెస్ లను ఈ ఏడాది జనవరి లో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిందని తొలుత 161 పబ్లిక్ సర్వీసెస్ లతో ప్రారంభం అయి ఇప్పుడు 200 పబ్లిక్ సర్వీసెస్ తో అతి తక్కువ కాలంలో ప్రజలకు మరింత చేరువయిందాన్నారు.దీని ద్వారా దేవాదాయ, విద్యుత్,ట్ఛి, రెవిన్యూ, ఛిరుఖుటజ, విద్యార్థుల హాల్ టిక్కెట్లు తదితర సేవలు మనం నిత్యం వాడే వాట్సాప్ లో పొందవచ్చున్నన్నారు. ప్రజలు దీనిపై అవగాహనా చేసుకుని వాట్సాప్ గవర్నెన్స్ సేవలను వినిగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర రావు ,జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్ , చెక్క ఏడుకొండలు , బొమ్మిడి పెద ఏడుకొండలు ,పీత రాము ,బొలిశెట్టి నాని ,కొక్కిలిగడ్డ ప్రభుదాస్, గోపు వెంకట రమణ, మోపిదేవి కృష్ణ, అంగన్వాడీ సిబ్బంది, ఎ.ఎన్.ఎమ్, ఆశా వర్కర్లు, బుక్ కీపర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఉర్దూ కళాశాలను సందర్శించిన మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 05(మనం న్యూస్):** మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారులైన జనాబ్. యమ్.ఎ.షరీఫ్ విజయవాడలోని ప్రభుత్వజూనియర్ కళాశాల(ఉర్దూ) ఖబేళా సెంటర్ విద్యాధరపురం లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలను సందర్శించడమైనది. జనాబ్. యమ్.ఎ.షరీఫ్ విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వకళాశాల(ఉర్దూ) నందు అసంపూర్తిగా ఉన్నల్యాబ్ (ప్రయోగశాల) కు సంబంధించిన నిధులు కొరత గురించి తెలపగా నిధుల మంజూరు కొరకు సుముఖత వ్యక్తం చేసియున్నారు. వాతావరణ పరిస్థితులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేసి ఉన్నారు. గురుకుల పాఠశాల ప్రస్తుతము అద్దె భవనము అసౌకర్యముగా ఉన్నందున ప్రభుత్వభవనం కోరగా సుముఖత వ్యక్తపరిచియున్నారు, విద్యార్దులతో మమేకమై విద్యార్దులకు ప్రభుత్వవసతుల గురించి అడిగి తెలుసుకొని యున్నారు. మరియు సహపంక్తి బోజనాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధించి డిస్టిక్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ అబ్దుల్ రబ్బానీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫర్జానా ప్రభుత్వకళాశాల ప్రిన్సిపాల్ హాఫీజ్ షేక్ అహ్మద్, ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కే.గీతాంజలి, మత పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా పురస్కారాలు




- **సీనియర్ లయన్ మేడికొండ బుచ్చి బాపయ్య**

**హనుమాన్ జంక్షన్, ఆగస్ట్ 5 ( మనం న్యూస్ ):** విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహిస్తూ సహకారం అందించేందుకు నగదు పురస్కారాలను అందజేస్తున్నట్లు హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పంచకర్ల చక్రవర్తి అన్నారు. ఆరుగొలను జిల్లా పరిషత్ హైస్కూల్లో హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హైస్కూలు పూర్వ విద్యార్థి, సీనియర్ లయన్స్ నాయకుడు మేడికొండ బుచ్చి బాపయ్య సహకారంతో 6 నుంచి 10 తరగతుల వరకు ప్రథమ ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు మంగళవారం సాయంత్రం నగదు పురస్కారాలను అందజేశారు. క్రీడలను ప్రోత్సహించేదుకు మేడికొండ బుచ్చి బాపయ్య రూ.5వేలు, నందిగం స్వామి రూ.5వేలు హెచ్ ఎం ద్వారా పీడీ సుబ్బారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తుమ్మలపల్లి దుర్గాప్రసాద్, కార్యదర్శి మాకినేని శ్రీనివాసరావు, కోశాధికారి అక్కినేని రాఘువేంద్రరావు, నందిగం స్వామి, గూడపాటి రత్న శేఖర్, నండూరి సత్య వేంకటేశ్వర శర్మ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బందరులో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేయండి

మొదటి పేజీ తరువాయి...



అవకాశాలను అందిపుచ్చుకుని బందరుని అభివృద్ధి, ఉద్యోగ ఉపాధికి కేంద్రంగా మారుస్తానని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న ఒఓఖిఏ సంస్థ ప్రతినిధులు, పోలెండ్ దేశానికి చెందిన పెట్టుబడిదారులు మంత్రి కొల్లు రవీంద్రను మచిలీపట్నంలోని క్యాంపు కార్యాలయంలో కలిసారు. పోర్టు సమీపంలో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలను సంస్థ ప్రతినిధులకు మంత్రి వివరించారు. మచిలీపట్నం పోర్టు పనులను త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేస్తున్నామని వివరించారు. పోర్టు సమీపంలో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించారు. ప్లాంట్ నిర్మాణానికి అవసరమైన రవాణా అత్యంత సులభతరం అవుతుందన్నారు. ప్లాంట్ ప్లాంట్ ఏర్పాటు విషయంలో ఇతర ప్రాంతాల కంటే మచిలీపట్నం పోర్టుకు ఉన్న అనుకూలతలను పెట్టుబడిదారులకు మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు.

# ఎరువుల కొరతను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కనపర్తి, రైతు నేతలు



**అవనిగడ్డ ఆగస్ట్ 05(మనం న్యూస్):** అవనిగడ్డ నియోజకవర్గంలో నెలకొన్న ఎరువుల కొరత సమస్యను అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా డాష్ బోర్డులో అన్ని మండలాల్లో ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని అధికారులు చూపిస్తున్నారని, కానీ వాస్తవంగా నియోజకవర్గంలో రైతులకు ఈ సమయంలో అవసరమైన యూరియా, డిఏపి కొరత తీవ్రంగా ఉందని మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెంనాయుడు, కమిషనర్ ఢిల్లీరావుల దృష్టికి కనపర్తి శ్రీనివాసరావు తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కమిషనర్ ఢిల్లీరావు వెంటనే జిల్లా రెవెన్యూ అధికారికి ఈ విషయమై రైతులతో మాట్లాడి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించగా, డీఆర్వో చంద్రశేఖర్ రావు, అవనిగడ్డ తహసీల్దార్ నాగమల్లేశ్వర రావు కనపర్తి శ్రీనివాసరావుతోనూ, నియోజకవర్గ రైతు నాయకుడు మిక్కిలినేని మధుతో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు దుకాణాల వద్ద అధికారులు చెబుతున్నట్లుగా ఎరువుల నిల్వలు ఉన్న మాట వాస్తవమేనని, అయితే యూరియా, డిఏపిలతో జింక్ వంటి అవసరమైన మైక్రో న్యూట్రియంట్స్ కొనుగోలు చేయాలని దుకాణదారులు రైతులపై ఒత్తిడి తెస్తున్నారని. రూ.266లకు అమ్మాల్సిన యూరియాను రూ.310 నుంచి రూ.330 మధ్య విక్రయిస్తున్నారని, రూ.1350లకు విక్రయించాల్సిన డిఏపి రూ.1510 మేర విక్రయిస్తున్నారని, అది కూడా మైక్రో న్యూట్రిషియన్స్ తీసుకుంటేనే యూరియా, డిఏపి ఇస్తున్నారని మిక్కిలినేని మధు డిఆర్వోకు వివరించారు. దీనిపై తక్షణం విచారణ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎరువుల సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిఆర్వో ఆదేశించారు. ప్రతీ సొసైటీకి రెండు లోడ్లు యూరియా, రెండు లోడ్లు డిఏపి సరఫరా చేస్తే రైతులకు ఇబ్బందులు ఉండవని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కనపర్తి శ్రీనివాసరావు, మిక్కిలినేని మధులు డిఆర్వోకు సూచనలు చేయగా, దీనిపై ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని డిఆర్వో చంద్రశేఖర్ రావు హామీ ఇచ్చినట్లు కనపర్తి శ్రీనివాసరావు తెలిపారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషిద్ధం

**విజయవాడ సెంట్రల్ ఆగస్టు 5 (మనం న్యూస్ ):** పర్యావరణాన్ని హాని కలిగించే ప్లాస్టిక్ కవర్లు నిశిద్ధమని, పరిసరాల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కలవాలని,సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషిద్ధమని వీఎంసీ శానిటరీ ఇన్స్పెక్టర్ల సూపర్ వైజర్ శివరాం ప్రసాద్ అన్నారు. పాయకాపురం, సింగ్ నగర్ ప్రాంతంలో పలు షాపులలో సింగిల్ ప్లాస్టిక్ యూజ్ చేస్తున్న వారికి వీఎంసీ శానిటరీ ఇన్స్పెక్టర్లు జరిమానా విధించారు.పర్యావరణాన్ని ప్రభావితం చేసే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకూడదని వారు వ్యాపారస్తులకు సూచించారు.కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు వందనం శివకుమార్, గోపిరాజ్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఖాది విలేజ్ ఇండస్ట్రీస్ తో ఇండియన్ ఓమ్ ఒప్పందం



**విజయవాడ ఆగస్టు 5 (మనం న్యూస్ ):** కానూరు అశోక్ నగర్ లోని ఇండియన్ ఓమ్ హోలిస్టిక్ హెల్త్ కేర్ సంస్థ ప్రభుత్వ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ యువత కు ఆక్యూపంక్చర్లో శిక్షణ ఇవ్వడం ద్వారా స్వయం ఉపాధి అభివృద్ధికి ఏ పి ఖాది బోర్డు సి ఏ ఓ ఎన్. రవికుమార్ తో ఒప్పందం చేసుకున్నట్లు ఇండియన్ ఓమ్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ మాకాల సత్యనా రాయణ తెలిపారు. ఈ సందర్భంగా కానూరు లోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా యోగాంధ్ర ఆక్యూపంక్చర్ ఆక్యుప్రెషర్ మల్టీ థెరపీ సర్వీస్ సెంటర్స్ అభివృద్ధి కి ఇరువురు కలిసి పని చేయవలసి ఉంటుంది. దీని ద్వారా రాష్ట్రంలో ఉపాధి- ఆరోగ్యం పెంపొం దుతాయని ఆక్యూపంక్చ ర్ ను భారతదేశంలో గుర్తింపు కోసం పని చేసిన డాక్టర్ మాకాల సత్యనా రాయణ తెలిపారు. రెండు సంవత్సరాల ఈ ప్రాజెక్టు వల్ల కనీస విద్యా ర్హత పదవ తరగతి చదివిన యువత శిక్షణ పూర్తి చేసి ధృవీకరణ పత్రాలను ఇండియన్ ఓమ్ ద్వారా ప్రభుత్వ నుంచి పొంద వలసి ఉంటుంది. వీరు ఆక్యూ పంక్చర్ మల్టీ తెరపి సెంటర్లు ఏర్పాటు నిర్వహణకు శిక్షణ, గైడెన్స్ ను ఇండియన్ ఓమ్ అందించే లాగా పథకాన్ని రూపొందించి నట్లు తెలిపారు. పథకంలో సభ్యులుగా చేరగోరు వారు స్వయం గా గాని, లేదా సెల్ 9000347369 కు సంప్రదించవలచిందిగా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ మాకాల సత్యనారాయణ తెలిపారు.

# మట్టిలో మెరిసిన మాణిక్యాలు

మొదటి పేజీ తరువాయి

విజయవాడ సెంట్రల్ ఆగస్టు 5 (మనం న్యూస్ ): తొలిప్రయత్నంలోనే సివిల్ కానిస్టేబుల్స్ గా సెలెక్ట్ అయిన హోంగార్డు చిట్టిబాబు ఇద్దరి కుమార్తెలు రత్న శ్రీ , జయశ్రీ .సివిల్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయిన మరో ఇద్దరు హోంగార్డుల కుమారులు వంగూరి చిట్టిబాబు విజయవాడలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ తన ఇద్దరు కూతుళ్లకు మొదటి ప్రయత్నంలో సివిల్ కానిస్టేబుల్స్ గా సెలెక్ట్ అయిన నేపథ్యంలో ఈ రోజు నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు వారి కార్యాలయంలో కలిసి వివరాలు తెలుసుకుని రత్నశ్రీ ,జయశ్రీ లను అభినంధించారు. ముగ్గురు ఆడపిల్లలు అయిన హోంగార్డు గా విధులు నిర్వహిస్తూ ఎక్కడా ధైర్యం కోల్పోకుండా వారిని తీర్చిదిద్దిన హోంగార్డు చిట్టిబాబును ప్రత్యేకంగా అభినంధించారు. అనంతరం అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు ఇతర పోలీసు అధికారులు అభినంధించారు.



ఎన్.టి.ఆర్.జిల్లా జి కొండూరు మండలం బీమావరప్పాడు గ్రామానికి చెందిన వంగూరి చిట్టిబాబు 10 వ తరగతి వరకు చదువుకుని 1991 వ సంవత్సరంలో విజయవాడ పోలీసు విభాగంలో హోంగార్డు గా విధులు నిర్వహిస్తున్నారు. 1992 వ సంవత్సరంలో చిట్టిబాబు వెలగలేరు ప్రాంతానికి చెందిన మణిని వివాహం చేసుకున్నారు. వీరు 10 వ తరగతి వరకే చదువుకున్నారు. వీరికి తేజ భసవ శ్రీ, రత్న శ్రీ, జయశ్రీ అనే ముగ్గురు ఆడపిల్లలు సంతానం. ముగ్గురు ఆడపిల్లలు అయిన ఎక్కడా బాధపడకుండా అతి కష్టం మీద జి కొండూరు నుండి సైకిల్ మీద విజయవాడ వచ్చి విధులు నిర్వహించి ఇంటికి వెళ్ళి పొలం పనులు చేసుకుంటూ గేదెలను కాస్తూ ముగ్గురు పిల్లలను మైలవరం లోని ప్రైవేట్ స్కూల్ లో ఇంటర్ వరకు చదివించినాడు. చుట్టుపక్కల పెద్ద వాళ్ళు పిల్లలకు టెన్త్ అవ్వగానే పెళ్ళి చెయ్యమని చెప్పినా వారి మాటలను సైతం లెక్క చేయకుండా ముగ్గురు బాలికలను బి.టెక్ మరియు డిగ్రీ చదివించినారు. అన్నింటినీ వదులుకుని తన పిల్లలే తన ఆస్తిగా అనుకుని చదివించినారు. ఈ క్రమంలోనే పెద్ద పాప సాఫ్ట్ వేర్ జాబ్ చేస్తూన్న సమయంలో పెళ్ళి చేసి పంపినారు. తన తండ్రి కష్టాన్ని చూసిన రత్నశ్రీ మరియు జయశ్రీ లు కష్టపడి చదువుకున్నారు. రత్నశ్రీ ఇంటర్ అనంతరం 2019 లో మైలవరం లోని లక్కిరెడ్డి బాలిరెడ్డి కళాశాలలో బి.టెక్ 80 శాతం మార్కులతో పూర్తి చేసింది. జయశ్రీ విజయవాడ లోని ఆంధ్రా లయోలా కళాశాలలో డిగ్రీ ( బి.ఏ.ఎకనామిక్స్) 85 శాతం మార్కుల తో పూర్తి చేసింది. వీరు ఫోన్ వినియోగించరు, టి.వి. కూడా చూడరు. ఖాళీ సమయాలలో పుస్తకాలను మరియు న్యూస్ పేపర్లను చదువుకునేవారు. వీరి చదువు పూర్తి అయిన తరువాత తండ్రి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా చేసుకుని విజయవాడ లోని కొద్ది రోజుల పాటు పోటీ పరీక్షలకు కోచింగ్ తీసుకున్నారు. అనంతరం ఇంటివద్దే ఉంటూ గేదెల పెంపకంలో మరియు ఇంటి పనులలో తల్లిదండ్రులకు సహకరిస్తూ పోటీ పరీక్షలకు సిద్దమయ్యారు. వీరిలో జయశ్రీ మొన్న జరిగిన గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి మెరిట్ లిస్ట్ కోసం వేచి ఉంది. ఈ క్రమంలోనే వీరు మొదటి ప్రయత్నంలోనే రత్న శ్రీ 110 మార్కులతో మరియు జయశ్రీ 127 మార్కులతో సివిల్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయ్యినారు. అదేవిధంగా మరో హోంగార్డు అస్లామ్ బేగ్ యొక్క కుమారుడు మొగల్ అబ్దుల్ అలీం బేగ్ కూడా తొలి ప్రయత్నం లోనే 126 మార్కులతో మరియు మరో హోంగార్డు రాఘవులు కుమారుడు పూర్ణ నాగార్జున 141 మార్కులతో సివిల్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయ్యినారు. నగర పోలీసు కమిషనర్ అభినంధిచారు.

# పేద విద్యార్థులకు రావెళ్ల ఫౌండేషన్ అండగా నిలుస్తోంది

- **డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్**



**చల్లపల్లి ఆగస్ట్ 05 (మనం న్యూస్):** పేద విద్యార్థులకు రావెళ్ల ఫౌండేషన్ అండగా నిలుస్తున్నట్లు చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్ తెలిపారు. మంగళవారం చల్లపల్లిలో ఆముదార్లంక గ్రామానికి చెందిన పేద విద్యార్థి వేములపల్లి వంశీ విద్యాభ్యాసం కోసం రావెళ్ళ ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అతని తల్లి నాగమల్లేశ్వరికి దిలీప్ కుమార్ చేతులమీదుగా అందించారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ నబీఘోరీ, బీసీ నాయకులు జన్ను నాంచారయ్య, బోలెం సాయిబాబు, పఠాన్ జిలాని పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే సూపరిపాలన సాధ్యం



- **కొల్లూరు వెంకటేశ్వరరావు**

**అవనిగడ్డ ఆగస్ట్ 05 (మనం న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సూపరిపాలన సాధ్యమని దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం సాయంత్రం మోపిదేవి మండలం పెదప్రోలు పంచాయతీ శివారు కాసానగర్ గ్రామంలో సూపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావిరత్నగిరి, మండల కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు,పెదప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాదెళ్ల రాజేష్, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు నాదెళ్ల శరత్ చంద్ర బాబు, మాజీ ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, తెలుగు మహిళా నాయకురాలు దివి యుగంధరి, సీనియర్ టిడిపి నాయకులు డోకిపర్తి బాల కోటేశ్వరరావు,బూత్ కన్వీనర్ గోపి, రమణ తదితరులు పాల్గొన్నారు

# డ్రైవర్ల నుంచి దరఖాస్తుల ఆహ్వానం



**అవనిగడ్డ ఆగస్ట్ 05 (మనం న్యూస్):** ఏ.పీ.ఎస్.ఆర్.టి.సి. అవనిగడ్డ డిపో నందు 'ఆన్ కాల్' డ్రైవర్లుగా విధులు నిర్వహించేందుకు ఆసక్తి గల డ్రైవర్లు నుండి దరఖాస్తులు ఆహ్వానించుచున్నాము. డ్రైవర్లు 'హెవీ వెహికల్ లైసెన్స్' పొందిన తరువాత కనీసం 18 నెలలు భారీ వాహనాలు నడుపుటలో అనుభవం కలిగిన వారు డిపో మేనేజర్, అవనిగడ్డ వారి కార్యాలయం నందు సంప్రదించ వచ్చును. ఎంపికైన వారికి వైద్య పరీక్షలు, శిక్షణ అనంతరం ఆర్టీసీ బస్సులకు డ్యూటీలు కేటాయిస్తారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కె హనుమంతరావు తెలియచేసారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ




**చల్లపల్లి ఆగస్ట్ 05 (మనం న్యూస్):** ప్రభుత్వ సేవలన్ని వాట్సాప్ ద్వారా వినియోగించుకోవచ్చు అని సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం చల్లపల్లి మండలం మంగళాపురంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ వాట్సాప్ సేవలపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన వాట్సాప్ నెంబర్ ద్వారా అన్ని సేవలు, సమాచారం వాట్సాప్ ద్వారా సులభంగా పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 05 (మనం న్యూస్):** పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతోందని విజయవాడ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం నాడు సింగ్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సెంట్రల్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన 29వ డివిజన్కు చెందిన వాణిశ్రీ రు.43,727, ఉమాశంకర్ కు రు.66 వేల704, భాగ్యలక్ష్మి రు.25,350, కరుణ కుమారి రు.71 వేల 703 , 62వ డివిజన్కు చెందిన గుండు లక్ష్మణరావుకు రు.52 వేల914, శివ నాగ విజయ్ కు రు.68 వేల 916 , గోవిందమ్మకు రు. 37 వేల 537, 24వ డివిజన్ కువ్వరపు సుకన్యకు రు.31 వేల113 రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అందజేశారు.

